## 23. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

గురజాడ అప్పారావు గారు తర్వాత కథా రచయితల్లో చెప్పుకోదగిన వారు శ్రీపాద సుబ్రమణ్య శాస్త్రి గారు. వీరు కథానికల్లో పాత్రల వైవిధ్యం ఎక్కువ. సాంప్రదాయ కుటుంబ జీవనంలోని వ్యక్తులే శాస్త్రి గారి కథల్లో పాత్రలు. వీరేశలింగం గారి ఉద్యమం ప్రభావం వీరి మీద స్పష్టంగా కనిపిస్తుంది.

వీరు ప్రారంభంలో వితంతువుల జీవిత సమస్యలను వస్తువులుగా స్వీకరించి రచనలు చేశారు.తరువాత ఇతర సమస్యలపైనే కూడా రచనలు చేశారు. వాటిలో కుల వివక్ష ఒకటి. **అమ్మ మనసు, మార్గదర్శి, వడ్ల గింజలు** మొదలైనవి ఎన్నో వీరి కథలలోని వస్తు వైవిధ్యాన్ని తెలియజేస్తాయి.

భాషలోనూ ,భావంలోనూ,పాత్రల ప్రవృత్తిలోను అత్యంత సహజమైన కథన నైపుణ్యం చూపిన కథన నైపుణ్యం చూపిన కథకుడు. వీరు రచించిన కథలు "పూలదండ" అనే పేరుతో ఒక సంపుటిగా ఒక ముద్రించబడ్డాయి. చీకటి వెలుగులు, నలుగుర్ని

పోషిస్తున్నానిప్పుడు, జన్మానికల్లా ఒకటే ముద్దు అనేవి పూల దండలు కథలలో తలమానికమైనవి.

వీర సంభాషణల్లో అచ్చమైన వ్యవహారికము ,వర్ణనలో సరళమైన గ్రాంధికం వాడడం శ్రీపాద వారు ఏర్పరుచుకున్న పద్ధతి. తర్వాత అది పూర్తిగా వ్యవహారంలోకి మారింది. గులాబీ అత్తరు,రాచ పీనుగు తోడు లేకుండా వెళ్లదు,గూడు మారిన కొత్తరికం, ముళ్ళ చెట్టూ- కమ్మని పువ్వూను మొదలైనవి శాస్త్రి గారి రచన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి.

'మొదటి దాడి'కథలో జానకమ్మ, సుభద్ర పాత్ర ద్వారా రచయిత రాజకీయ ఉద్యమం కంటే సంఘ సంస్కరణోద్యమం మిన్న అని చాటారు. శ్రీపాద వారిని స్త్రీ పాత్రల సృష్టి లో అగ్రగామి అని చెప్పవచ్చు .చలం కుటుంబ వ్యవస్థను తిరస్కరిస్తూ స్త్రీ పాత్ర రచన చేస్తే, శ్రీ పాద దానిని తిరస్కరించ కుండా ఆ వ్యవస్థలో లోపాలను ఎత్తి చూపారు .అన్నపూర్ణ ,కిందకాపైకా, ఖచ్చితమైన జవాబు, పెళ్ళాడదగ్గ మొగుడేడే,అన్నంతపనీ జరిగింది, అరికాళ్ళ మంటలు, తల్లి ప్రాణం మొదలైన కథలను ఇటువంటివే .

20వ శతాబ్దం తొలి రోజుల్లోనే  శ్రీపాద వరకట్నాన్ని తిరస్కరించారు. చాలా కథలలో కుటుంబ స్త్రీలు కుటుంబంలోని పురుషాధిపత్యాన్ని ఎత్తి చూపడం ఒక ఎత్తు అయితే, ' కలుపు మొక్కలు’ కథలో దుగ్గిరాల శేషాచలం అనే వేశ్య మొత్తం సమాజ వ్యవస్థ మీద ప్రశ్నలు కురిపించడం మరొక ఎత్తు. శ్రీపాద స్త్రీ పాత్రలతో అడిగిన ప్రశ్నలు చాలా వాటికి ఈ పురుష సమాజం ఇంకా సమాధానం చెప్పవలసే ఉంది. ‘ ఇల్లాంటి తవ్వాయి వస్తే' కథ దళితుల సమస్యలు చిత్రించింది. సమాజం ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో సూచించింది.

ఈ విధంగా తెలుగు సాహిత్య చరిత్రలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారి ది ఒక విశిష్టమైన ముద్ర